క్లుప్తంగా

ఫసల్ బీమా యోజనను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ నాగరాణి, అధికారులు

భీమవరం: ప్రధానమంత్రి ×ఫసల్ బీమా యోజనను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ వశిష్ట సమావేశంలో ఫసల్ బీమా యోజన కన్వర్జెన్సీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన రెవెన్యూ, వ్యవసాయం, హార్టికల్చర్ సహకార శాఖలతో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా (ఏ సి ఐ) కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పంట నష్టాల వలన కలిగే ఆర్థిక ఇబ్బందుల నుంచి రైతులను ఆదుకొనేందుకు కేంద్ర ప్రభుత్వం ఫసల్ బీమా యోజన అమలు చేస్తుందని, రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డీఆర్వో మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, ఎల్ డి ఎం నాగేంద్ర ప్రసాద్, సిపిఓ కంటిపూడి శ్రీనివాసరావు, జిల్లా సహకార శాఖ అధికారి మురళీకృష్ణ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి దేవేంద్ర కుమార్, ఏపిసి కార్పొరేషన్ అసిస్టెంట్ మేనేజర్ కే సంపత్ కుమార్, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, ఎంఏఓలు, బ్యాంకర్స్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

ఉండి: మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతిని పురస్కరించుకుని ఉండి మండలం మహదేవపట్నం వృద్ధాశ్రమంలో పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శివకుమార్ సౌజన్యంతో వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, గ్రామపార్టీ అధ్యక్షుడు ముదునూరి సుబ్బరాజు, వైఎస్ ఎంపీపీ గుత్తుల కనకదుర్గవెంకటకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి బాలం తులసీ, జిల్లా సోషల్ మీడియా కో ఇన్‌చార్జ్ పాటూరి దొరబాబు, బొక్కా శ్రీనివాసరావు, నియోజకవర్గ బీసీసెల్ అధ్యక్షుడు పాలా లక్ష్మీచక్రధర్, బలే శేఖర్, బొక్కా నాగరాజు, సుందర సింగినాయుడు, సానబోయిన వెంకటేశ్వరరావు, బొక్కా రాంబాబు, కోన రాయుడు, బాలం రాంబాబు, సానబోయిన శివ, గుత్తుల శ్రీనివాస్, గుత్తుల ప్రసాద్ పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ ర్యాలీ

భీమవరం: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జిల్లా భీమవరం శాఖ ఆధ్వర్యంలో 77వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం భీమవరంలో ర్యాలీ నిర్వహించారు. జువ్వలపాలెం రోడ్డులోని అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద ర్యాలీని ప్రారంభించారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు కలిదిండి వినోద్‌వర్మ మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 77 ఏళ్ల కాలంలో విద్యార్థుల సమస్యలు, జాతీయ పునర్నిర్మాణం కోసం అనేక ఉద్యమాలు చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా భీమవరం విభాగ్ కన్వీనర్ కాయిత డిన్నుచందు, జిల్లా కన్వీనర్ రాయి వెంకట్, నగర్ కార్యదర్శి జగదీష్, సాయి కృష్ణ, ప్రశాంత్, సన్నీ ,రోహిత్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకంతో ఉపాధి

కాళ్ల: పండ్ల తోటల పెంపకం ద్వారా రైతులు ఉపాధి పొందవచ్చు అని కాళ్ల ఎంపీడీవో జి స్వాతి అన్నారు. కాళ్ల మండలం బొండాడ పేట గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల మొక్కలు నాటే కార్యక్రమం గ్రామ సర్పంచ్ గుడ్ల మధుసూదనరావుతో కలిసి మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మంచినీటి చెరువు చుట్టూ కొబ్బరి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గుత్తికొండ సత్యనారాయణ, దాసరి వెంకటరామరాజు, పంచాయతీ కార్యదర్శి మణికంఠ, ఎన్ఆర్ఈజీఎస్ సీవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం

ఉండి: చెరుకువాడ గ్రామ పరిధిలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు స్వల్పగాయాలతో తప్పించుకున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆకివీడు మండలం కోళ్ళపర్రు గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు మంగళవారం జాతీయ రహదారిపై కారులో భీమవరంలో కళాశాలకు వెళ్లి తిరిగి వస్తున్నారు. తిరిగి వస్తున్న సమయంలో చెరుకువాడ గ్రామ పరిధిలో కారుకు గేదె అడ్డురావడంతో కారు అదుపుతప్పింది. దీంతో కారు ముందు చక్రం పేలిపోవడంతో కారు ప్రక్కనే ఉన్న బోదెలోనికి వెళ్లి చెట్టును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులోని ముగ్గురు యువకులు స్వల్ప గాయాలతో బయపడి ఊపిరి పీల్చుకున్నారు.

మొక్కల పంపిణీ

వీరవాసరం: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమం మంగళవారం పంజా వేమవరం గ్రామంలో నిర్వహించారు. కార్యక్రమంలో భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, మాజీ రాష్ట్ర మంత్రి పీతల సుజాత, ఎంపీపీ వీరవల్లి దుర్గ భవాని, నాయకులు పాల్గొన్నారు.

పేదల హృదయాల్లో చిరస్మరణీయుడు వైఎస్సార్

- వాడవాడలా వైఎస్సార్ జయంతి
- ఘన నివాళులర్పించిన నాయకులు

భీమవరం: రైతు జనబాంధవుడు, పేదవాడి గుండెచప్పుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల హృదయాల్లో స్థిరస్థాయిగా నిలిచిపోతారని శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేనురాజు అన్నారు. రాజశేఖరరెడ్డి 76వ జయంతి సందర్భంగా మంగళవారం భీమవరం పట్టణంలోని గునుపూడి వైఎస్సార్ విగ్రహానికి మోషేనురాజు, భీమవరం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త చినమిల్లి వెంకటరాయుడు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మోషేనురాజు మాట్లాడుతూ ప్రజాసంక్షేమ కార్యక్రమాలతో వైఎస్సార్ చరిత్రలో చెరగని ముద్ర వేసారన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజురీయింబర్స్‌మెంట్, రైతులకు పావలావడ్డీ రుణాలు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలుచేసి పేదలకు అండగా నిలిచిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. వైఎస్సార్ సీపీ భీమవరం నియోజకవర్గ సమన్వకర్త చినిమిల్లి వెంకటరాయుడు మాట్లాడుతూ గతంలో ఎన్నడూలేని సంక్షేమ పథకాలతో రాజశేఖరరెడ్డి తెలుగు నేలపై చెరగని సంతకం, ఆయన మరణం లేని మహానేత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కోడే విజయలక్ష్మి, మేడది జాన్సన్, ఎంపీపీ పేరిచర్ల విజయనర్సింహరాజు, ఏఎంసి మాజీ చైర్మన్ ఎఎస్ రాజు, పార్టీ నాయకులు కామన నాగేశ్వరరావు, జల్లా కొండయ్య, కోడె యుగంధర్, ఇంటి సత్యనారాయణ, కరిముల్లా భాషా, కొండపల్లి శివరామకృష్ణ, బోకూరి విజయరాజు, బలే ఏసుబాబు, కొయ్యే సుందరరాజు తదితరులు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు వైఎస్సార్

భీమవరం అర్బన్: జలయజ్ఞం, ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ ఇలా వ్యవసాయ రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి రైతుల గుండెల్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి, డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిరస్మరణీయుడిగా నిలిచిపోయారని ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు అన్నారు. భీమవరం మండలంలోని వెంప, పెదగరువు, శ్రీరామపురం గ్రామాలలో మంగళవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు మాట్లాడుతూ రాజన్న రాజ్యంలో ఆరోగ్య శ్రీ ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జల్లా కొండయ్య, సర్పంచ్ ఫణిరాజు, మాజీ ఎంపీటీసీలు పెనుమాల నరసింహస్వామి, బలరామరాజు, కలిదిండి రామచంద్రరాజు, బేతాళ సంతోష్ మద్దా పిలిప్, సత్యనారాయణ, పెద్దెత్తున వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.



గునుపూడిలో వైఎస్సార్ జయంతి సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

కొత్తపూసలమర్రులో..

కొత్తపూసలమర్రు గ్రామంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతిని నిర్వహించారు. మండల అధ్యక్షుడు జల్లా కొండయ్య, ఎంపీటీసీ సభ్యుడు తిరుమాని తులసీరావు, కొల్లాటి సోమరాజు,జల్లా చిన్న ప్రసాద్, పిచుకల కృష్ణ, తుందుర్రు, దిరుసుమర్రు, చినఅమిరం, కొత్తపూసలమర్రు, గొల్లవానితిప్ప, యనమదుర్రు, రాయలం, అనాకోడేరు, కొమరాడ, అనాకోడేరు, ఎల్‌వీఎన్ పురం, తాడేరు, తదితర గ్రామాలలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు.

వైఎస్సార్ ఆశయ సాధనకు కృషి చేయాలి

వీరవాసరం: మహనేత వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతిని వీరవాసరం మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వీరవాసరం మండలం నౌదూరు సెంటర్‌లో కేక్‌కట్ చేసి రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లుర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, భీమవరం నియోజకవర్గ ఇన్‌చార్జీ చినిమిల్లి వెంకటరాయుడులు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నవుడూరు జంక్షన్‌లోని ఆసుపత్రిలలో ఉన్న రోగులకు, వృద్ధులకు పండ్లు, పాలు పంపిణీచేశారు. రాయకుదురు, కొణితివాడ, తోలేరు, మత్స్యపురి, తోకలపూడి, వడ్డిగూడెం, చింతలకోటిగరువు, నేలపోగుల, అండలూరు, నవుడూరు గ్రామాల్లో వైఎస్సార్ జయంతి సందర్భంగా కేక్ లు కటింగ్ చేసి పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చవ్వాకుల సత్యనారాయణ, మాజీ జెడ్పీటీసీ మానుకొండ ప్రదీప్‌కుమార్, వైఎస్సార్ సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కోడే విజయలక్ష్మి, వీరవల్లి శ్రీనివాస్, నాగరాజు వెంకట శ్రీనివాసరాజు, యరకరాజు ఉమా శంకర్‌రాజు, వీరవల్లి ప్రవీ ణ్, బొల్లెంపల్లి శ్రీను, మేకా శ్రీను, షేక్ సత్తార్ సాహెబ్, కోడే అప్పారావు, వైఎస్సార్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

సంక్షేమ సారథి వైఎస్సార్

ఆకివీడు: పేదల హృదయాల్లో చిరస్మరణీయుడుగా వైఎస్.రాజశేఖరరెడ్డి నిలిచారని పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి జయంతి కార్యక్రమం మండలంలోని పలు గ్రామాలతో పాటు, పట్టణంలోని వైఎస్సార్ సెంటర్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. మండల పార్టీ అధ్యక్షులు నంద్యాల సీతారామయ్య మాట్లాడుతూ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆంధ్రప్రదేశ్‌కు మైలురాయిగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి పాలన నిలిచిందన్నారు. జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలుతో పేదల హృదయాల్లో చెరగని ముద్ర వైఎస్సార్ వేసుకున్నారన్నారు. పట్టణ కమిటీ అధ్యక్షుడు అంబటి రమేష్ మాట్లాడుతూ సంక్షేమ రథసారధి వైఎస్సార్ అని తెలిపారు. ఏఎంసీ మాజీ చైర్మన్ మోటుపల్లి గంగాధరరావు మాట్లాడుతూ వైఎస్సార్ ఉంటే పోలవరం ప్రాజెక్టు ఎప్పుడో పూర్తి చేసి ఉండేవారన్నారు. మండలంలోని చెరుకుమిల్లి గ్రామంలో సర్పంచ్ నందమూరి ప్రకాశం ఆధ్వర్యంలో కేక్ కట్ చేయగా, సిద్ధాపురం గ్రామ సర్పంచ్ చిట్టిబాబు, గ్రామ కమిటీ అధ్యక్షుడు భూపతిరాజు బుజ్జిరాజు, కుప్పనపూడి గ్రామ కమిటీ అధ్యక్షుడు మెంటే లక్ష్మణరావు ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం జరిగింది. స్వీట్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ ఎస్కే.రసూల్‌బీబీ, మెప్మా మాజీ అధ్యక్షురాలు మోరా జ్యోతిరెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ.జహంగీర్, మండల మైనార్టీ సెల్ జనరల్‌సెక్రటరీ ఎస్కే. ఆరీఫ్, నగర పంచాయతీ వైస్‌చైర్మన్లు పుప్పాల పండు, వంగా జ్యోత్స్న, విప్ పడాల శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు గేదల అప్పారావు, నిమ్మల నాగు, దొడ్డి జగదీష్, మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షురాలు గాలి సామ్రాజ్యం, మన్నె లలితాదేవి, ఎండీ.జక్కీ, ఎండీ.ఆలీ, హుస్సేన్, సిద్ధిక్, కురెళ్ల పోలు, పాశం నర్సింహం, కత్తుల శ్రీను, కిల్లి రామకృష్ణ, తోట శివాజీ, అట్లూరి సంజయ్, దానయ్య, దుర్గారావు, కొండయ్య, రమణ తదితరులు పాల్గొన్నారు.

మనుషుల్లో దేవుడు రాజశేఖరుడు

ఉండి: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మనుషుల్లో దేవుడని ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ రణస్తుల కనకదుర్గమహాంకాళి అన్నారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పీవీఎల్ నర్సింహరాజు ఆదేశాల మేరకు మంగళవారం వైఎస్సార్ సీపీ మండలపార్టీ అధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు ఆధ్వర్యంలో మండలంలో వైఎస్సార్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ, జెడ్పీటీసీ మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ రూపొందించిన ఏకైక వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రణస్తుల కనకదుర్గమహాంకాళి, రాష్ట్ర గ్రీవెన్స్‌సెల్ కార్యదర్శి కరిమెరక చంద్రరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు కరిమెరక మల్లిఖార్జున, రాష్ట్ర, జిల్లా నాయకులు బడుగు బాలాజీ, గలావిల్లి ధనుంజయ, కరిమెరక శివనాగరాజు,గులిపల్లి అచ్చారావు,అంగర రాంబాబు, అడబాల నాని,అంగర రాంబాబు, శేషాద్రి శ్రీను,రాయి సతీష్, బేతాళ పుష్ప తదితరులు పాల్గొన్నారు.

యండగండిలో మేధావి విభాగం కన్వీనర్, గ్రామ సర్పంచ్ గోగులమండ చినకృష్ణమూర్తి ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గొర్రుముచ్చు సుందర్‌కుమార్, వెలపగపల్లి టోనీ, మానుకొండ సురేష్,మానుకొండ నాగరాజు, వర్ధనపు ప్రసంగీ, జొదుల రాజీవ్, వర్ధనపు చిననాని, పుచ్చకాయల యాకోబు,కాలి తంబీ, గుడాల భరణ్, కొత్తపల్లి రామ్‌కుమార్, దాడి భాగ్యరాజు, పాలెపు బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర

పాలకోడేరు: సుపరిపాలన అందించి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం మండలంలో మహానేత, మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఘనంగా నిర్వహించారు. మండలంలో చేకూరి నరేంద్ర రాజా ఆధ్వర్యంలో గొల్లలకోడేరులోను, మోగల్లులో దొడ్డా విస్సు, జాలే సునీత ఆధ్వర్యంలో, విస్సా కోడేరు, తదితర గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చెల్లబోయిన పాపారావు, చేకూరి నరేంద్ర రాజు, విస్సాకోడేరు బొల్లా శ్రీనివాస్, సర్పంచ్ బొక్కా రాంబాబు, వీరవల్లి రాంబాబు, కొత్తపల్లి కాశీ విశ్వనాథరాజు, గుండు నాగేశ్వరరావు, కు నాదరాజు రంగరాజు, చింతలపాటి బలరామరాజు, తోకల సాల్మన్ రాజు, గుంటపల్లి వెంకన్న, పాలా రాధాకృష్ణ , గరగపర్రు అబ్బులు, కముజు పండు గెడ్డం జోషి, దొడ్డా విసు, మద్దుల మౌళి, పాలా చిన్న, వేగి రమణ, కేసుబోయిన వెంకటేశ్వరరావు, కె నాగరాజు, కందుల నాగరాజు, అవుడు శ్రీనివాస్, గని గోపాలరాజు నాయకులు కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల ఆద్యుడు వైఎస్సార్

కాళ్ల: పేదల పాలిట పెన్నిది మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పెనుమత్స ప్రసాద్ రాజు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కొండేటి శివకుమార్ తెలిపారు. కాళ్ల మండలంలో వైఎస్సార్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పెద అమీరం వైఎస్సార్ సీపీ నాయకులు వేగేశ్న జయరామ కృష్ణంరాజు ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంపిణీ చేశారు. అదేవిధంగా పార్టీ సీనియర్ నాయకులు సాగిరాజు హరివర్మ ఆర్థిక సహకారంతో పేదలకు పండ్లు దుప్పట్లు అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గణేష్ల రాంబాబు, గంట ఆనందరావు, బిరుదు గడ్డ గంగాధర్, సాగిరాజు హరివర్మ, బిరుదు గడ్డ రమేష్, కోన జోసెఫ్, గుర్రం బెన్హర్, అశోక్,పెనుమత్స రంగరాజు, గొట్టిపాటి దేవ కరుణాకర్, ప్రసన్నకుమార్, వనమాల ఆంజనేయులు మండల స్థాయి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. బొండాడ, దోడ్డనపూడి కాళ్ళ తదితర గ్రామాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గొట్టిపాటి కరుణాకర్, వనమాల ఆంజనేయులు, గునుపూడి ప్రసన్నకుమార్, పాలడుగుల ఆనంద్ కుమార్, బొండాడ ప్రసాద్, చెన్నం శెట్టి దేవి ప్రసాద్, కొల్లి తారక రామారావు, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



పెదగరువులో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



పెద అమీరం గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



నౌదురు జంక్షన్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం



స్థానిక వైఎస్సార్ సెంటర్‌లో పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఆకివీడు: చెరుకుమిల్లి గ్రామంలో వైఎస్సార్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేస్తున్న నాయకులు



ఉండిలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తలు



పాలకోడేరులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్

ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి

కాళ్ల: వర్షాకాలంలో గ్రామీణ ప్రాంతాల్లో శుద్ధమైన తాగునీటి సరఫరా చేయడంతో పాటు రహదారులు, నివాసిత ప్రాంతాల్లో మురుగునీటి నిల్వలు ఉండకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుని ప్రజారోగ్యంపై ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ పెన్మెత్స శిరీషవిశ్వనాథరాజు తెలిపారు. కాళ్ల మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయా శాఖల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి పనుల గురించి చర్చించారు. అదేవిధంగా మండలంలో ఆయా గ్రామాల్లో చేపట్టనున్న పనులపై సమీక్షించారు. ఆయా శాఖల సంబంధించి మండల శాఖ అధికారులు ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి వివరించారు. ఈసందర్భంగా పలువురు ప్రజాపతినిధులు మాట్లాడుతూ సచివాలయాల్లో సిబ్బంది నిర్లక్ష్యంగాను, బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు. కోలనపల్లి సర్పంచి కొనకంచి సూర్యనారాయణమూర్తి మాట్లాడుతూ గ్రామాల్లో అధికారులు సర్పంచ్ల ఆదేశాలను పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్నారు. మండల పరిషత్ సమావేశంకు కొన్ని శాఖల అధికారులు గైర్హాజరుపై సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ పచ్చిగోళ్ల సోమేశ్వరరావు, పెన్మెత్స విశ్వనాథరాజు, ఏఈలు రమేష్, రాంబాబు, లీలాప్రసన్న, అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్లు పాల్గొన్నారు.



మండలపరిషత్ సమావేశంలో ఆవేదన వ్యక్తం చేస్తున్న కోలనపల్లి సర్పంచ్ సూర్యనారాయణమూర్తి

సామాజిక భద్రతా చట్టాన్ని తీసుకురావాలి

భీమవరం: సామాజిక అణచివేతతో కులం పేరుతో చేస్తున్న దాడుల నుంచి కాపాడటానికి సామాజిక భద్రత చట్టాన్ని తీసుకువచ్చి చేతివృత్తు దారులకు రక్షణ కల్పించాలని జిల్లా చేతివృత్తి దారుల సమాఖ్య జిల్లా కన్వీనర్ ఎం సీతారామ్‌ప్రసాద్ కోరారు. మంగళవారం భీమవరంలోని ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సీతారామ్‌ప్రసాద్ మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న చేతివృత్తుదారులందరికీ వయస్సుతో నిమిత్తం లేకుండా సొంత పూచీ కత్తుతో బీసీ, ఎస్సీ, మైనార్టీ కార్పొరేషన్స్ ద్వారా రూ. రెండు లక్షలకు తగ్గకుండా సబ్సిడీ రుణాలు ఇవ్వాలన్నారు. చేతివృత్తుదారులకు ప్రభుత్వం పట్టణాల్లో రెండు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇంటిస్థలం, ఇళ్ల నిర్మాణానికి రూ. ఐదు లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 50 ఏళ్లుదాటిన చేతివృత్తుదారులందరికీ ఫించన్ మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లులశ్రీనివాసరావు, నాగిడి శాంతమూర్తి, తిరుమాని కామేశ్వరరావు, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.



ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న చేతివృత్తిదారుల సమాఖ్య నాయకులు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

పాలకోడేరు: సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పాలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.గులాబ్ రాజ్ కుమార్ తెలిపారు. మంగళవారం మండలంలో డెంగ్యిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీవ్రమైన జ్వరం, తలనొప్పి, కీళ్లు కండరాల నొప్పులు, వణుకు, అలసట, చర్మంపై ఎర్రటి దద్దుర్లు మొదలైన లక్షణాలు కనిపిస్తే డెంగీగా భావించి వెంటనే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. రక్త పరీక్షల్లో డెంగీ ఫీవర్‌గా నిర్ధారణ అయితే సకాలంలో వైద్యం చేయించుకోవాలన్నారు. ముఖ్యంగా దోమతెరలు వాడడం వల్ల దోమ కాటు నుంచి రక్షణ పొందవచ్చునని తద్వారా ప్రాణాంతకరమైన డెంగీ జ్వరం బారి నుండి తప్పించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ సత్యనారాయణ, పీహెచ్ఎన్ కుమారి, హెల్త్ సూపర్‌వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



పాలకోడేరులో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

భీమవరం: డ్రగ్స్, గంజాయి, ర్యాగింగ్ కారణంగా విద్యార్థుల భవిష్యత్ నాశనవుతుందని మానసిక వైద్య నిపుణులు డాక్టర్ శ్రీవిద్య, డాక్టర్ సుభాష్ అన్నారు. భీమవరం సీఎస్ఎన్ కళాశాలలో మంగళవారం యాంటీ ర్యాగింగ్ అండ్ ఈవ్‌టీజింగ్‌పై అవగహన కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. యువత మత్తు పదార్థాలు, ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలన్నారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ చీడే సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎండి సలీం ఖాన్, వెంకటేశ్వరరావు, చీడే కృష్ణారావు, బొమ్మదేవర ప్రభాకరరావు, నాగేంద్ర, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

వీరవాసరం: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారిణి జి.గీతాబాయి తెలిపారు. మంగళవారం వీరవాసరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆశ మీటింగ్‌లో పాల్గొని పలు సూచనలు చేశారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రాజేష్, సూపర్‌వైజర్లు, ఆశలు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెకు సీపీఐ సంపూర్ణ మద్దతు

భీమవరం: కార్మికుల హక్కులను హరిస్తూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు కోరుతూ బుధవారం నిర్వహించే సార్వత్రిక సమ్మెకు సీపీఐ సంపూర్ణ మద్దతు, సంఘీభావం ప్రకటిస్తున్నట్లు ఆపార్టీ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు. మంగళవారం భీమవరం సీపీఐ జిల్లా కార్యాలయంలో జరిగిన పార్టీముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్, పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ కార్మిక హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్స్ అమలయితే కార్మికులు జీవించే హక్కును కోల్పోయి కట్టుబానిసలవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కలిశెట్టి వెంకట్రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, ఎం సీతారామ్‌ప్రసాద్, గంజి రాజు, మల్లుల శ్రీనివాస్, సనపల శ్రీనివాస్, కోన గొల్లయ్య,కర్రా సూరిబాబు, తిరుమాని కామేశ్వరరావు, నాగిడి శాంతమూర్తి, ఖాన్ భాషా తదితరులు పాల్గొన్నారు.



భీమవరంలో సీపీఐ సమావేశంలో మాట్లాడుతున్న భీమారావు

విద్యా సామగ్రి పంపిణీ

భీమవరం: సంక్షేమ పథకాల అమలులో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రథమ స్థానంలో నిలుస్తారని దళిత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుందరకుమార్ అన్నారు. మంగళవారం వైఎస్ జయంతి సందర్భంగా పట్టణంలోని 29వ వార్డు ప్రకాష్‌నగర్‌లో బహుజన యూత్ ఫ్రంట్ కన్వీనర్ గంటా రాహుల్‌రిచర్డ్స్ సహకారంతో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, పుస్తకాలు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గంటా అనితారాణి తదితరులు ఉన్నారు.

మత్తుపదార్థాల అమ్మకాలపై తనిఖీ

ఆకివీడు: బడ్డీ కొట్లలోనూ, చిరు కిరాణా దుఖాణాల్లో గంజాయి, మద్యం, ఇతర మత్తుపదార్థాల అమ్మకాలపై పోలీసులు విస్తృతస్థాయి తనిఖీలు మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆకివీడు రూరల్ సీఐ జగదీశ్వరరావు మాట్లాడుతూ మత్తుపదార్థాలు అమ్మినా, కొనినా నేరమేనని హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకూడదన్నారు. చిరువ్యాపారస్తులుగాని, ఇతరులు గాని మత్తుపదార్థాలు విక్రయించినట్లు తెలిస్తే కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు.

యువకుడిపై దాడి

పాలకోడేరు: మామిడి పండ్ల దుకాణం వద్ద పక్కకు జరుగు తమ్ముడు అన్నందుకు స్నేహితులతో కలిసి దాడి చేసిన సంఘటన ఇది. పోలీసుల కథనం ప్రకారం పాలకోడేరు పోలీస్ స్టేషన్ పరిధిలోని మోగల్లు సంత బజార్‌లో పెయింటింగ్ చేసుకుంటున్న బేతాళ ఏసు (30) మామిడి పండ్ల దుకాణం వద్దకు వెళ్లి అక్కడే ఉన్న పోలుకొండ ఏసేబు అనే వ్యక్తిని పక్కకు ఉండు తమ్ముడూ... నేను కూడా మామిడి పండ్లు కొనుక్కోవాలి అని చెప్పగా, కోపం వచ్చిన ఏసేబు తన స్నేహితులైన చిగురుపాటి శ్యాంబాబు, సాదె కిరణ్, పోలుకొండ వెంకటరత్నంలను వెంటబెట్టుకుని, ఏసు ఇంటికి వెళ్లి అందరూ కలిసి కర్రలతో దాడి చేశారు. తీవ్ర గాయాలు పాలు కావడంతో స్థానికులు భీమవరం ప్రభుత్వాసుపత్రిలో ప్రథమ చికిత్స నిమిత్తం చేర్పించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ ఈ వెంకటేశ్వర్లు తెలిపారు.

కోర్టు ఉద్యోగిపై మహిళ దౌర్జన్యం

ఉండి: కోర్టు ఉద్యోగిపై దౌర్జన్యం చేసిన మహిళపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉండి మండలం ఉప్పులూరు గ్రామానికి చెందిన దానేటి జ్యోతి అనే మహిళకు జిల్లా 3వ అదనపు జ్యుడీషియల్ జడ్జి భీమవరం నుంచి నోటీసులు రావడంతో కోర్టు ఉద్యోగి కట్టా నాగవెంకట సత్యప్రసాద్ అనే వ్యక్తి నోటీసులు తీసుకువచ్చాడు. మహిళకు నోటీసులు ఇవ్వబోగా ఆమె ఉద్యోగిపై దౌర్జన్యం చేయడం, బూతులు తిట్టడంతో మీరు నోటీసు తీసుకుంటే తీసుకోండి లేకుంటే లేదు నేను వెళ్లిపోతానని చెప్పగా, తన ద్విచక్రవాహనం వద్దకు వెళ్లి తాళాలు తీసేసుకుంది. దీంతో ఉద్యోగి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదుపై ఎస్సై ఎండీ నసీరుల్లా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.